# వాస్తవం

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

గురువారం

19.02.2026

డెయిలీ.కామ్

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి


## జైలు నుంచి ఐబొమ్మ రవి విడుదల



**హైదరాబాద్ :** సినిమాల పైరసీ కేసులో అరెస్టయిన ఐబొమ్మ రవి బుధవారం చంచల్‌గూడ జైలు నుంచి విడుదలయ్యారు. హైకోర్టు అతనికి 12 షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. రవి దేశం విడిచి వెళ్లొద్దని, తన పాస్‌పోర్టులను కోర్టులో సరెండర్ చేయాలని ఆదేశించింది. ప్రతిరోజూ సీసీఎస్ పోలీసుల ఎదుట హాజరుకావాలని స్పష్టం చేసింది. ఇంటర్నెట్ వినియోగించుకోవాలంటే అనుమతి తప్పనిసరి చేసింది. అను మతి లేకుండా కాపీరైట్ కంటెంట్ అప్‌లోడ్, షేర్‌చేసే వెబ్‌సైట్లు, సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లతో సంబంధం ఉండొద్దని, వీపీఎన్, ప్రాక్సీ వంటి ఎన్‌క్రిప్టెడ్ ప్లాట్‌ఫామ్‌లు వాడొద్దని షరతులు పెట్టింది.



# బాల్క సుమన్ అరెస్ట్

- 14రోజుల రిమాండ్
- ఆదిలాబాద్ జైలుకు తరలింపు
- మంత్రి వివేక్ వర్సెస్ సుమన్
- రణరంగంగా క్యాతనపల్లి



2లో..



చెన్నూర్ నియోజకవర్గంలోని క్యాతన్ పల్లిలో జరిగిన ఘటనలో అరెస్టైన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌కు కోర్టు రిమాండ్ విధించింది. 14 రోజులు అనగా.. మార్చి 3 వరకు ఆయనకు రిమాండ్ విధిస్తున్నట్టు గురువారం మంచిర్యాల కోర్టు వెల్లడించింది.బాల్క సుమన్ అరెస్టుతో ఆగ్రహించిన బీఆ ర్ఎస్ శ్రేణులు పోలీసులు వెళ్లనీయకుండా అడ్డగించి, కాంగ్రెస్ పార్టీకి, మంత్రి వివేక్‌కు వ్యతిరేకంగా నినా దాలు చేశారు. అతి కష్టం మీద బా ల్క సుమన్‌ను పోలీస్ వాహనంలో తరలించారు. అనంతరం ఆయనను మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తీ సుకెళ్లి, వైద్య పరీక్షలు నిర్వహించి, తదనంతరం ఆయనను మంచిర్యాల కోర్టులో జడ్జి ఎదుట హాజరుపరచ గా, కోర్టు ఆయనకు 14 రోజులు రిమాండ్ విధించింది. అనంతరం ఆయనను ఆదిలాబాద్ జైలుకు తరలించారు. కోర్టు సమీపంలో సైతం భారీ స్థాయిలో బీఆర్ ఎస్ శ్రేణులు మోహ రించి, సుమన్ మద్దతు గా, కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకంగా నినాదాలు చేయ సాగారు.కోర్టు సమీపంలో ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకుంది.

## 5% ముస్లిం రిజర్వేషన్లు రద్దు..

### మహారాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు

**ముంబై, ఫిబ్రవరి 18 :** విద్యా సంస్థలు, ప్రభుత్వ, సెమీ-ప్రభుత్వ ఉద్యోగాల్లో ముస్లింలకు 5 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ 2014లో జారీచేసిన ఉత్తర్వును రద్దు చేస్తూ మహారాష్ట్ర ప్రభుత్వ సామాజిక న్యాయ శాఖ మంగళవారం ప్రభుత్వ తీర్మానాన్ని జారీచేసింది. కాగా, ఇప్పటికే ఈ ఉత్తర్వు దశాబ్దానికి పైగా చట్టపరంగా ఆమోదం పొందలేదు. ప్రత్యేక వెనుకబడిన తరగతి-ఏ(ఎస్‌బీసీ-ఏ) కింద ముస్లింలను గుర్తిస్తూ ఆర్డినెన్స్ ద్వారా 2014 జూలైలో ప్రభుత్వం 5 శాతం రిజర్వేషన్లు కల్పించింది. అయితే ఈ విధానాన్ని బాంబే హైకోర్టులో సవాలు చేయగా 2014 నవంబర్‌లో దీని అమ లుపై హైకోర్టు స్టే విధించింది.నిర్ణీత వ్యవధిలోగా ఆర్డినెన్సును రాష్ట్ర శాసన సభలో ఆమోదించని కారణంగా అది చట్ట రూపం దాల్చకపోవడంతో ఆ ఆర్డినెన్సుకు కాలం చెల్లిపోయింది. అనంతరం స్పెషల్ లీవ్ పిటిషన్‌పై తీర్పు ఇస్తూ ముస్లింలకు రిజర్వేషన్ల కోటాను సుప్రీం కోర్టు పక్కనపెట్టింది. ఆర్డినెన్సుకు కాలం చెల్లి, సుప్రీంకోర్టు నుంచి ఉత్తర్వు జారీ అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఇప్పటివరకు అధికారికంగా ప్రభుత్వ



ఉత్తర్వును జారీచేయలేదు. ఎట్టకేలకు మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వును జారీచేయడంతో ముస్లిం కోటాకు సంబంధించిన అన్ని నిర్ణయాలు రద్దయిపోయినట్లే. ఇకపైన 5 శాతం రిజర్వేషన్ కింద అడ్మిషన్లు, నియా మకాలు జరుగవు.

## దూబే ధమాకా

- అర్ధసెంచరీతో విజృంభణ
- రాణించిన వరుణ్ చక్రవర్తి
- నెదర్లాండ్స్‌పై భారత్ విజయం



8లో..

## 122 ఏండ్ల తర్వాత తెరుచుకోనున్న 'కోణార్క్' గర్భ గుడి



**కోణార్క్ :** ఒడిశాలోని 13వ శతాబ్దపు కోణార్క్ సూర్య దేవాలయ గర్భ గుడిలోకి త్వరలో భక్తులు ప్రవేశించే అవకాశం రానున్నది. ప్రస్తుతం ఆ స్థలం ఇసుకతో నిండి ఉంది. దాన్ని ఇప్పుడు తొలగిస్తున్నారు. ఆలయం వెనుక ఉన్న 15 అడుగుల ఎత్తయిన గోడ కూలిపోకుండా నిరోధించడానికి బ్రిటిష్ పాలకులు 1903-04లో గర్భ గుడిని వేల టన్నుల ఇసుకతో నింపారు.జగ్‌మోహన్ హాల్‌గా పిలిచే ఈ ప్రాంతంలోకి శతాబ్దం పాటు ఎవరూ ప్రవేశించలేదు. తాజాగా భారత పురావస్తు శాఖ, ఐఐటీ మద్రాస్ నిపుణులతో కూడిన బృందం ఈ ఇసుకను తొలగించే పని చేపట్టింది. మొ త్తం ఇసుకను తరలించడానికి మూడు నెలలు పడుతుందని ఓ పురావస్తు శాఖ అధికారి తెలిపారు. ఇసుకను తరలించిన తర్వాత లోపలి గోడల పటిష్ఠతను పరిశీ లించి గుడి పునర్ నిర్మాణంపై ఓ నిర్ణయం తీసుకోనున్నారు.

## మహిళ చెస్ట్‌పై తాకడం, దుస్తులు లాగడం అత్యాచారమే

### సుప్రీంకోర్టు



8లో..







## రాజ్యసభ ఎన్నికలకు షెడ్యూల్

- 37 రాజ్యసభ సీట్ల కోసం మార్చి 16న ఎన్నికలు
- తెలంగాణ నుంచి కేఆర్ సురేశ్ రెడ్డి, అభిషేక్ మను సింఘ్వీ స్థానాలు ఖాళీ
- ఫిబ్రవరి 26వ తేదీన నోటిఫికేషన్ రిలీజ్
- మార్చి 5 వరకు నామినేషన్లు దాఖలుకు ఛాన్స్
- మార్చి 9వ వరకు దరఖాస్తులు విత్‌డ్రాకు అవకాశం
- 16వ తేదీన ఉదయం 9 నుంచి సాయంత్రం 4 వరకు ఓటింగ్
- ఆ రోజే సాయంత్రం 6 గంటల తర్వాత ఓట్ల లెక్కింపు

7లో..

ఖాళీ కాబోతున్న రాజ్యసభ సీట్లకు ఎన్నికలు నిర్వహించనున్నారు. మొత్తం పది రాష్ట్రాల్లో సుమారు 37 రాజ్యసభ స్థానాలు ఖాళీ కాబోతున్నాయి. ఆ స్థానాలను భర్తీ చేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం మార్చి 16వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నది. తెలంగాణ నుంచి కేఆర్ సురేశ్ రెడ్డి, డాక్టర్ అభిషేక్ మను సింఘ్వీ స్థానాలు ఖాళీ కానున్నాయి.

# అపురూప క్షణాలకు వేదికైన స్నేహసమ్మేళనం



## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

**మార్కుక్ : వాస్తవం :**

మండల పరిధిలోని తిగుల్ ఉన్నత పాఠశాలలో 2002-03 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల అపురూప కలయిక బుధవారం ఘనంగా జరిగింది. మార్కుక్ మండలంలోని పాములపర్తి గ్రామ పరిసరాల్లోని ఓ ప్రైవేట్ ఫామ్ హౌస్‌లో నిర్వహించిన ఈ ఆత్మీయ సమావేశం పాత జ్ఞాపకాలను తడిమి చూసుకునే అరుదైన వేదికగా మారింది. దాదాపు రెండు దశాబ్దాల తరువాత కలుసుకున్న స్నేహితులు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ చిన్ననాటి రోజుల్ని గుర్తు చేసుకున్నారు. పాఠశాల గదులు, ఉపాధ్యాయుల బోధనలు, వార్షికోత్సవాలు, క్రీడా పోటీలు, పరీక్షల ఆందోళనలు-ఇలా ప్రతి జ్ఞాపకాన్ని స్మరించుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. కొందరు విద్యార్థులు తమ జీవిత ప్రయాణాన్ని, ఉద్యోగ అవకాశాలను, కుటుంబ పరిస్థితులను పంచుకోవడం సమావేశానికి మరింత సాన్నిహిత్యాన్ని తెచ్చింది. ముందుగా పరస్పర పరిచయ కార్యక్రమం నిర్వహించి, అనంతరం సహపంక్తి భోజనంతో స్నేహ బంధాన్ని మరింత బలపరిచారు. పాత ఫోటోలు ప్రదర్శిస్తూ నవ్వులు పూయించగా, కొందరు తమ గురువులను స్మరించుకుంటూ కృతజ్ఞతాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ప్రతి సంవత్సరం ఇలాంటి సమావేశాన్ని నిర్వహించాలని, పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని తీర్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధి నిమిత్తం పూర్వ విద్యార్థుల సంఘాన్ని బలోపేతం చేయాలని, అవసరమైన సౌకర్యాల కల్పనకు సహకరించాలని నిర్ణయించారు. సాయంత్రం వరకు సందడిగా సాగిన ఈ ఆత్మీయ కలయిక ప్రతి ఒక్కరి మనసులో చిరస్థాయిగా నిలిచిపోయింది. ఈ కార్యక్రమం దిగ్విజయంగా జరగడానికి కృషిచేసిన స్నేహితులకు పూర్వ విద్యార్థుల బృందం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సురేష్,ఉద్దేమరి రాజు,కనకరాజు, ప్రకాష్ రెడ్డి, శ్రీను, విజయ్ కుమార్, శివ,హరిబాబు, దయాకర్, ప్రవీణ్ రెడ్డి,చంద్రారెడ్డి,చంద్రశేఖర్,దేవేందర్, మైపాల్,డి. కనకరాజు,కనకరాజు,మమత,సంధ్య,రాణి,పుష్పలత,సువర్ణ,అస్మా, చిన్న రాణి,స్రవంతి, రేణుక,సబేర బేగం,ఉమారాణి, కవిత, జ్యోతి,అనంత లక్ష్మి,రేణుక తదితరులు ఉన్నారు.

## బయ్యారంలో ఇందిరమ్మ రెండవ విడతచీరలు పంపిణీ



**వాస్తవం : కాటారం**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం బయ్యారం గ్రామపంచాయతీలో మహిళా సంఘాల సభ్యులకు రెండవ విడత ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ జాగిరి శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జాగిరి రాజబాబు గౌడ్, వార్డు సభ్యులు పసుల సురేందర్, సాగే మహేష్, సి.ఏ స్వప్న తదితరులు పాల్గొన్నారు. మహిళల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ఉపయోగించుకోవాలని నాయకులు సూచించారు.






# బాల్క సుమన్ అరెస్ట్..

## క్యాతనపల్లిలో ఉద్రిక్తం

**మంచిర్యాల, ఫిబ్రవరి 18:**

బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. మంత్రి వివేక్ కాన్వాయ్‌పై దాడి కేసులో మాజీ ఎమ్మెల్యేను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పెద్దఎత్తున బాల్క సుమన్ ఇంట్లోకి వెళ్లిన పోలీసులు.. అరెస్ట్‌కు సహకరించాలని కోరారు. ఇందుకు మాజీ ఎమ్మెల్యే ససేమిరా అనడంతో బలవంతంగా ఆయనను అరెస్ట్ చేసి పోలీస్ వ్యాన్‌లో తరలించారు. అయితే బాల్క సుమన్‌ను అరెస్ట్ చేసేందుకు వచ్చిన పోలీసులను బీఆర్ఎస్ కార్యకర్తలు అడ్డుకున్నారు. కార్యకర్తల ఆందోళనల మధ్యే బాల్క సుమన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. వైద్య పరీక్షల నిమిత్తం ఆయనను ఆస్పత్రికి తరలించారు. దీంతో క్యాతనపల్లిలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కాగా, క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్‌పర్సన్ ఎన్నికల సందర్భంగా మంగళవారం క్యాతనపల్లిలో ఘర్షణలు చోటుచేసుకున్నాయి. మంత్రి వివేక్ వెంకటస్వామి కాన్వాయ్‌పై బీఆర్ఎస్ కార్యకర్తలు రాళ్లు రువ్వారని ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో బాల్క సుమన్ సహా పలువురు బీఆర్ఎస్ నేతలపై క్యాతనపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో మాజీ ఎమ్మెల్యేను అరెస్ట్ చేసేందుకు పోలీసులు భారీగా తరలివచ్చారు. ఆయన నివాసం చుట్టూ వందలాది మంది బీఆర్ఎస్ కార్యకర్తలు చేరుకుని అరెస్టును అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో పోలీసులు, కార్యకర్తల మధ్య తోపులాట, ఉద్రిక్తత నెలకొంది. చివరకు బీఆర్ఎస్ శ్రేణులు చెదరగొట్టిన పోలీసులు బాల్క సుమన్‌ను అరెస్ట్ చేశారు.



### నన్ను జైలుకు పంపాలనుకుంటే పంపండి

**మంచిర్యాల జిల్లాలోని క్యాతనపల్లిలో హైటెన్షన్ వాతావరణం నెలకొంది. మంత్రి వివేక్ వెంకటస్వామిపై బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తీవ్ర ఆరోపణలు చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ..క్యాతనపల్లిలో బీఆర్ఎస్‌కు స్పష్టమైన మెజార్టీ ఉందన్నారు. తమ కౌన్సిలర్లను కిడ్నాప్ చేసేందుకు యత్నించారని ఆరోపించారు. సంఖ్యాబలం లేకున్నా క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్ పదవిని కైవసం చేసుకోవాలని కాంగ్రెస్ యత్నిస్తోందని మండిపడ్డారు. పోలీసులు అడుగడుగునా తమకు అడ్డుతగిలారని.. లాఠీఛార్జ్ చేయడంతో పాటు రాళ్లు రువ్వారని తెలిపారు. తమ కాన్వాయ్‌పైనే దాడి జరిగిందని.. మంత్రి కాన్వాయ్‌పై కాదని మాజీ ఎమ్మెల్యే స్పష్టం చేశారు. 'నన్ను జైలుకు పంపాలనుకుంటే పంపండి' అంటూ సవాల్ విసిరారు. ప్రజాస్వామ్యాన్ని మంత్రి వివేక్ ఖూనీ చేశారని ఆరోపించారు. మంత్రి వివేక్ రౌడీయిజం, దౌర్జన్యం చేస్తున్నారంటూ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ విమర్శలు గుప్పించారు.**


జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల ప్రకటనల కోసం సంప్రదించండి 8074124190



# ప్రతి శనివారం ఎల్లారెడ్డిపేటలో గొర్రె-మేకల అంగడి

**వాస్తవం :ఎల్లారెడ్డిపేట:** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని గాయత్రీ డిగ్రీ కళాశాల - సాదు వెంకట్రెడ్డి ఐటీఐ కళాశాల మధ్య గల ఖాళీ మైదానంలో ప్రతి శనివారం గొర్రె-మేకల అంగడిని ఏర్పాటు చేయనున్నట్లు బుధవారం సర్పంచ్ ఎలగందుల నరసింహులు ఆధ్వర్యంలో పాలకవర్గం స్థల పరిశీలన చేసింది. ఈ సందర్భంగా సర్పంచ్ ఎలగందుల నరసింహులు మాట్లాడుతూ, గొర్రె--మేకల వ్యాపారులు, పెంపకదారులు, యాదవులు, ఆరెకటిక సోదరులు ప్రతి శనివారం ఎల్లారెడ్డిపేటలో నిర్వహించే అంగడిని సద్వినియోగం చేసుకొని తమ గొర్రెలు, మేకలను కొనుగోలు--అమ్మకాలు చేసుకోవాలని సూచించారు. అంగడిలో గ్రామ పంచాయతీ తరపున అవసరమైన కనీస సౌకర్యాలన్నీ కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, ఉపసర్పంచ్ బందారపు బాల్రెడ్డి, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ వెంకట నరసింహారెడ్డి, వార్డు సభ్యులు ఆంజనేయులు, అంగూరి ప్రవీణ్, బాలకిషన్ గౌడ్, కొత్త చెన్నయ్య, నాయకులు బందారి బాల్రెడ్డి, నందికిషన్, నేవూరి శ్రీనివాస్ రెడ్డి, జవాజి



లింగం, ఎలగందుల బాబు, కర్రోల్ల ఎల్లయ్య, ఎరుపుల హనుమయ్య, గన్న శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, గడ్డం వెంకట్, మిరియాల్కర్ క్రాంతి తదితరులు పాల్గొని స్థల పరిశీలన చేశారు.

# మండల స్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ

**మార్కూక్, దామరకుంట, కేజీబీవీ విద్యార్థినులు**

**మార్కూక్ , వాస్తవం :** విద్యార్థుల్లో శాస్త్రవిజ్ఞానంపై ఆసక్తిని పెంపొందించేందుకు మండల స్థాయిలో నిర్వహించిన ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ ఉత్సాహభరితంగా సాగింది. ఈ పరీక్షను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాములపర్తిలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని పలు పాఠశాలల నుండి విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.పరీక్షలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మార్కూక్‌కు చెందిన లింగ వర్షిత ప్రథమ స్థానం సాధించి ప్రతిభ చాటుకుంది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, దామరకుంటకు చెందిన లింగ ఉజ్వల ద్వితీయ స్థానం పొందగా, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థిని తుమ్మ చరణీ తృతీయ స్థానం సాధించి మెప్పించింది. విజేతలకు ప్రశంసాపత్రా లు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి శ్రీ వెంకట రాములు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, శాస్త్ర విద్యలో అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి టాలెంట్ టెస్ట్‌లు దోహదపడతాయని పేర్కొన్నారు. విద్యార్థులు పోటీ పరీక్షల దిశగా ఇప్పటినుంచే సిద్ధమవ్వాలని సూచించారు. మార్కూక్ కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు వెంకటేశం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లతీ సైదా మాట్లాడుతూ, విద్యార్థుల విజయాలు పాఠశాలకు గౌరవాన్ని తీసుకువస్తాయని అన్నారు.ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు ఫణీంద్రుడు, పద్మారెడ్డి పరీక్షల నిర్వహణలో కీలకపాత్ర పోషించారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విజేతలను అభినందిస్తూ మరింత ఉన్నత లక్ష్యాల సాధనకు శుభాకాంక్షలు తెలిపారు.



# ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సాయం

**అట్టెపల్లి రామప్రభు**

**మానవత్వాన్ని చాటుకున్న ఏ.ఆర్.పి టీమ్, ఆటో యూనియన్ సభ్యులు**

**వాస్తవం : శేర్లింగంపల్లి**

మియాపూర్ బాలాజీ నగర్ నివాసి ఆటో డ్రైవర్ షేక్ ముజాహిద్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలిసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ఖర్చుల నిమిత్తం స్థానిక నేత అట్టెపల్లి రామప్రభు 15,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అట్టెపల్లి రామప్రభుతో పాటు శేర్లింగంపల్లి ఆటో యూనియన్ ప్రెసిడెంట్ ఫెరోజ్11000 రూపాయలు అందజేశారు.రాజశేఖర్, బాబు గౌడ్, రవి, ఫిరోజ్, హనీఫ్, వాహిద్, సత్య నారాయణ, దేవ్ రాజు, వెంకటస్వామి, ఏ ఆర్ పి, ఆటో డ్రైవర్స్ బృందం తదితరులు పాల్గొని మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కష్టసమయంలో ఆదుకున్న రామప్రభుకి ముజాహిద్ తండ్రి,కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



# బాల్య మిత్రుల ఆర్థిక సాయం

**వాసం: చెన్నూర్ ఆర్సి**

చెన్నూరు మండలం నాగపురం గ్రామములో కొన్నిరోజుల క్రింద తమ బాల్య మిత్రుడు అయిన బండారి రాజబాబు అనివార్య కారణాలవల్ల అకస్మాత్తుగా మృతిచెందాడు. అనుకోకుండా ఆ కుటుంబం ఇంటి పెద్దను కోల్పోయింది. ఈ విషయం తెలిసిన టెన్త్ క్లాస్ మిత్రులందరు రాజబాబు దశ దిన కర్మకు హాజరు అయి రాజబాబు కుటుంబంను పరామర్శించి ఆయన పిల్లల పేరు మీద 50,000 ఆర్థిక సాయం అందించి పిల్లల పేరు మీద పోస్టాఫీసులో సుకన్య సంవృద్ధి యోజన పథకంలో జమ చేశారు .ఈ విషయం తెలిసిన గ్రామస్తులు ఎంతో హర్షము తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో ఉష్కమళ్ళ శివ, చిలకాని కనకయ్య ,గద్దే బాపు , బరిబద్దల నరేష్, చంద్రగిరి సంపత్ ,వెల్పుల తిరుపతి, మరియు మిత్ర బృందము పాల్గొన్నారు.

## సదాశివపేట

# 21వ వార్డు కౌన్సిలర్‌కి శుభాకాంక్షలు

**వాస్తవం : శేరిలింగంపల్లి**



సదాశివపేట 21వ వార్డు కాంగ్రెస్ పార్టీ తరపున కౌన్సిలర్‌గా గెలుపొందిన ఎం.డి. వాజిద్‌ని హఫీజ్‌పేటలో కలిసి అభినందనలు తెలిపిన రవీందర్ సాగర్. ఈ సందర్భంగా రవీందర్ సాగర్ మాట్లాడుతూ ఎం.డి. వాజిద్ విజయం సదాశివపేట పట్టణ అభివృద్ధికి నూతన దిశానిర్దేశం అవు తుందని ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ పారదర్శకంగా, నిబద్ధతతో ప్రజాసేవలో ముందుకు సాగాలని అన్నారు.ఆయన విజయం ప్రజా సేవకు శ్రీకారం కావాలని, ప్రతి అడుగు ప్రజల మన్ననలు పొందాలని ఆశిస్తూ హృదయ పూర్వక అభినందనలు తెలిపారు.

# ఆక్రమణలను నిర్మూలించండి



**వాస్తవం: వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి, పట్టణ సుందరీకరణలో భాగంగా దేవాలయం వద్ద గల భారత రాజ్యాంగ నిర్మాణ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన పార్కు కనబడకుండా పోయింది. కావున మున్సిపల్ అధికారులు స్పందించి పార్కు చుట్టూ ఉన్న ఆక్రమణలను తొలగించగలరని వేములవాడ పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# భీమేశ్వర స్వామిని దర్శించుకున్న ఆది శ్రీనివాస్



**వాస్తవం: వేములవాడ**

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ బుధవారం స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ముఖ్య కార్యానిర్వహణ అధికారి ఎల్ రమా దేవి స్వామివారి శేష వస్త్రం, లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల

ప్రకటనల కోసం సంప్రదించండి

8074124190



# ఎంపీపై ఆరోపణలు నిరాధారం

- శిఖండి రాజకీయాలు మానుకోవాలని డిమాండ్
- ఆధారాలు చూపించు... లేదంటే బహిరంగ క్షమాపణ చెప్పు
- జిల్లా బీజేపీ అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజు
- గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్ యాదవ్

**వాస్తవం, గజ్వేల్ ఆర్ సి :**

మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్ రావుపై చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమని, అవి ఆకాశం మీదికి ఉమ్మడంతో సమానమని సిద్దిపేట జిల్లా బీజేపీ అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజు, గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్ యాదవ్ ఘాటుగా విమర్శించారు. గజ్వేల్ పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వంటేరు ప్రతాప్ రెడ్డి తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. ఎంపీ రఘునందన్‌రావు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. తూప్రాన్ మున్సిపాలిటీలో గెలిచిన ముగ్గురు బీజేపీ కౌన్సిలర్లను ఒక్కొక్కరిని కోటి రూపాయలకు కొనుగోలు చేశారన్న ఆరోపణలు పూర్తిగా ఆధారరహితమని స్పష్టం చేశారు. తమ వర్గానికి చెందిన అభ్యర్థి మున్సిపల్ చైర్మన్ కాలేదనే అక్కసుతో ప్రతాప్‌రెడ్డి ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. గత రాజకీయ ప్రయాణంపై కూడా ప్రశ్నలు లేవనెత్తుతూ, ప్రతాప్‌రెడ్డి ఒకప్పుడు తెలుగుదేశం పార్టీలో ఉండి అనంతరం కాంగ్రెస్‌లో చేరారని, ఆ సమయంలో జరిగిన వ్యవహారాలపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే గజ్వేల్‌లో కేసీఆర్‌ను ఓడగొట్టేందుకు డబ్బు సంచుల రాజకీయాలపై ముందుగా చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. హరీష్‌రావు డబ్బులు ఇస్తానన్న వ్యాఖ్యలపై కోట మైసమ్మ ఆలయం వద్ద ప్రమాణానికి సిద్ధమా అని సవాల్ విసిరారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో ఫామ్‌హౌస్‌ల నుంచి డబ్బు సంచులు తెచ్చి అభ్యర్థులకు పంపిణీ చేశారన్న ఆరోపణలపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అమ్మబడును, కొనబడును అనే సంస్కృతి గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో చోటుచేసుకుందని, దీనిపై ప్రజలు అన్నీ గమనిస్తున్నారని పేర్కొన్నారు. ఆధారాలు ఉంటే బయట పెట్టాలని, లేకపోతే ఎంపీపై చేసిన ఆరోపణలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రతాప్‌రెడ్డి ఇప్పటికైనా శిఖండి రాజకీయాలు మానుకొని ఎంపీ రఘునందన్‌రావుకు క్షమాపణ చెప్పాలని కోరారు. లేనిపక్షంలో గజ్వేల్ ప్రజలు తగిన తీర్పు ఇస్తారని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, 4వ వార్డు కౌన్సిలర్ రొట్టెల శ్రీనివాస్, టెలికాం బోర్డు సభ్యుడు కమ్మరి శ్రీనివాస్, అసెంబ్లీ కో–కన్వీనర్ ఎల్కంటి సురేష్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నత్తి శివకుమార్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు చెప్యాల వెంకట్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి నాయిని సందీప్, బీజేపీ నాయకులు పబ్బ శ్రీనివాస్, శ్రీరామ్ కృష్ణ, పుల్ల రాజు, గడియారం రాజేశ్వరి చారి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాసమస్యలపై మీడియా దృష్టి నిలపాలి

**మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్**



**వాస్తవం : ఉప్పల్:** ఉప్పల్ (ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ) నూతన కమిటీ సభ్యులు మేడ్చల్– మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అధ్యక్షుడు వడ్డేపల్లి కిషోర్ నాయకత్వంలో,జరిగిన ఈ భేటీలో ఎంపీ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,35 సంవత్సరాల తర్వాత ఉప్పల్‌లో సీనియర్ జర్నలిస్టు వడ్డేపల్లి కిషోర్ నాయకత్వంలో మొదటిసారిగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఐకమత్యంతో, స్నేహబంధంతో నూతన కమిటీ కూడా సమర్థంగా పనిచేయాలని ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో కమిటీకి ఎలాంటి అవసరాలు ఉన్నా ప్రభుత్వం నుంచి కావాల్సిన సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మీడియా నిష్పక్షపాత ధోరణితో పనిచేస్తూ ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించడంలో మీడియా ముందుండాలని పేర్కొన్నారు. ఉప్పల్ ప్రెస్ క్లబ్ చేపట్టే సేవా కార్యక్రమాలకు తన సంపూర్ణ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ బీజేపీ అధ్యక్షుడు మారినేని ఫణిందర్,ఉప్పల్ ప్రధాన కార్యదర్శి తీగ విట్టల్ రావు,కోశాధికారి దువ్వాళ రమేష్,ఉప్పల్ ప్రెస్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యార్థులకి పరీక్షా సామాగ్రి పంపిణీ



**శేరిలింగంపల్లి : వాస్తవం:** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 72వ జన్మదిన పురస్కరించుకొని నిమ్మల రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో హఫీజ్ పెట్ డివిజన్ మండల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు రానున్న రోజుల్లో ఫైనల్ ఎగ్జామ్స్ కి ఉపయోగపడేలా స్టూడెంట్స్ ఎగ్జామ్స్ ప్యాడ్స్ , స్టేషనరీ ఐటమ్స్ పంపిణీ చేయడం జరిగింది. అలాగే సాయంత్రం హఫీజ్‌పేట డివిజన్ ప్రజయ్ సిటీలో కేసీఆర్ 72వ జన్మదినం పురస్కరించుకొని కాలనీ బి ఆర్ ఎస్ ప్రెసిడెంట్ సంపత్ ఆధ్వర్యంలో హఫీజ్‌పేట డివిజన్ సీనియర్ నాయకులు నిమ్మల రామకృష్ణ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కటింగ్ చేశారు. కాలనీవాసులకు స్నాక్స్ డిస్ట్రిబ్యూట్ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చందానగర్ మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి, గోపరాజు శ్రీనివాస్ రావు, శేఖర్ గౌడ్, జమీర్,సలీం,సంతోష్,శ్రీనివాస్,మహారాజ్,రాజు, నదీమ్, విజయ్,మసూద్,వికాస్,ఆకాష్ పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇవ్వని కళాశాలపై చర్యలు తీసుకోవాలి

**ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారికి వినతి**



**వాస్తవం: సిరిసిల్ల:** భారత విద్యార్థి ఫెడరేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారికి హాల్ టికెట్స్ ఇవ్వని కళాశాలలపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ ....జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో కొన్ని ప్రైవేటు కళాశాలలు ఫీజు కట్టకుంటే హాల్ టికెట్స్ ఇవ్వమని విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని కచ్చితంగా ఫీజు కట్టాలని వేధిస్తున్నారని, వెంటనే అలాంటి కళాశాలలను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని అన్నారు పరీక్షలు దగ్గర పడుతున్న నేపథ్యంలో విద్యార్థులకు హాల్ టికెట్ రాదని భయంతో విద్యార్థులు అయోమయానికి గురయ్యే పరిస్థితి ఉందని అన్నారు. విద్యార్థులందరికీ హాల్ టికెట్ ఇచ్చేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు సరియైన మౌలిక వసతులు కల్పించాలని, త్రాగునీరు, విశాలమైన గదులు, ఫ్యాన్స్ సౌకర్యం, మొదలగు సౌకర్యాలు ఉండే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జాలపల్లి మనోజ్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు కడారి శివ, రవితేజ పాల్గొన్నారు.

# బీటెక్ విద్యార్థి ఆత్మహత్య

**వాస్తవం: రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం దుబ్బపల్లి గ్రామంలో బీటెక్ విద్యార్థి రామంచ సంజయ్ బుధవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఉన్నత చదువులకు హైదరాబాద్ లోని అవంతి ఇంజనీర్ కళాశాలలో చదువుతున్న బీటెక్ ప్రథమ విద్యార్థి ఆర్థిక సమస్యలతో ఫీజులు కట్టలేక బాధపడుతున్న సంజయ్ ఇంటిలోనే ఉంటు కళాశాలకు వెళ్లలేక మనస్థాపానికి గురై ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబానికి అండగా నిలిచే సంజయ్ మృతి చెందడంతో కుటుంబీకులు బోరు బోరున వినిపించారు. సంజయ్ అక్క వివాహం, ఆర్థిక సమస్యలతో బాధపడుతు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గ్రామంలో విషాదం నెలకొంది. అందిన సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

# రోడ్డు భద్రత, మాదకద్రవ్యాల నివారణపై అవగాహన

**వాస్తవం : మద్నూర్:**

కామారెడ్డి జిల్లా రవాణా అధికారి డిటిఓ జె. శ్రీనివాస్ ఆదేశాల మేరకు, మద్నూర్‌లో కార్మెల్ హై స్కూల్‌లో రోడ్డు భద్రత మరియు మాదకద్రవ్యాల నివారణపై బుధవారం విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ మనోజ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రవాణా శాఖ అధికారులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సహాయక మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ల ఎస్.కె. మహమ్మద్ రఫీ, కె. ఉదయ్ కుమార్ విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఉదయ్ కుమార్ ఏఎంవిఐ మాట్లాడుతూ.. "ప్రతి ఒక్క విద్యార్థి విధిగా రోడ్డు భద్రత నియమాలను పాటించాలి. నిర్లక్ష్యం కారణంగా జరిగే ప్రమాదాలను నివారించేందుకు ట్రాఫిక్ నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి" అని సూచించారు. కె .ఉదయ్ కుమార్ ఏ ఎం బి ఐ



రాహ్ వీర్ స్కీమ్ మరియు గుడ్ సమారిటన్ చట్టం గురించి తెలిపారు. అలాగే యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. విద్యార్థులకు రోడ్డు భద్రత నియమావళిపై కరపత్రాలు పంపిణీ చేశారు.



## పల్లిమక్త కుమ్మరికుంటలోకి
# నీటి విడుదల

**సర్పంచ్‌ను అభినందించిన గ్రామస్థులు**



**వాస్తవం : కోనరావుపేట**

కోనరావుపేట మండలం మల్కాపేట రిజర్వాయర్ నుండి వచ్చే నీటిని అధికారులు బుధవారం మండలంలోని పల్లిమక్త గ్రామంలోని కుమ్మరి కుంటలోకి విడుదల చేయగా సర్పంచ్ జిన్న అనూష – అనిల్ కుమార్, పాలకవర్గ సభ్యులను గ్రామస్థులతో కలిసి పూజలు చేశారు. గ్రామంలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందు జాగ్రత్తగా పట్టా భూమి ఉన్న రైతులతో మాట్లాడి 150 మీటర్ల కందకం త్రోవకు పైప్ లైన్ వేసి నీటి విడుదలకు కృషి చేసిన సర్పంచ్‌ను గ్రామస్థులు అభినందించారు.. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వాసం పెల్లి శ్రీనివాస్, వార్డు సభ్యులు జాగిరి ఆనందం, జాగిరి కిరణ్, మోకేనపెల్లి బాలరాజు, జాగిరి లక్ష్మీ శంకర్, చిద్రవేణి నరేష్, జిన్న సమత అర్జున్, రేగుల పద్మ పరిశరాములు, గ్రామస్థులు, రైతులు పాల్గొన్నారు.

# పెన్షనర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలి

**కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు**
**చందుపట్ల జనార్ధన్**

**శంకరపట్నం : వాస్తవం :**

హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో బుధవారం పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా టాప్రా కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ, మార్చి 2024 నుండి పదవీ విరమణ పొందిన అనేక మందికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇంకా అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరితో పెన్షనర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.




దశలవారీగా కాకుండా రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను ఒకేసారి ఏకమొత్తంగా చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే జూలై 2023 నుండి నూతన పీఆర్సీ అమలు చేసి పెండింగ్ డీఏలను విడుదల చేయాలని కోరారు. పెన్షనర్లకు కార్పొరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్యసేవలు అందేలా వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. డిమాండ్లు నెరవేర్చకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా, మండల శాఖల నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన
## బీసీ సంఘం అధ్యక్షుడు సాయిని యాదగిరి



**వలిగొండ : వాస్తవం :** మున్సిపల్ ఎన్నికల్లో బీసీ వర్గాలకు ప్రాధాన్యత కల్పించి అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతగా బీసీ సంఘం అధ్యక్షుడు సాయిని యాదగిరి ఆధ్వర్యంలో కుంభం అనిల్ కుమార్ రెడ్డిని ఘనంగా సన్మానించి అభినందించారు.

# పేదల గూడు కోసం నిరంతర పోరాటం

**ఆటో డ్రైవర్ మేయర్‌గా సిపిఐ లోనే సాధ్యం**
**కార్పొరేట్ శక్తులకు కార్పొరేట్ వ్యక్తులకు**
**మా పార్టీ దూరం**

**వాస్తవం: రాజేంద్రనగర్**

పేదల గూడు కోసం బలహీన వర్గాల ప్రయోజనాల కోసం నిరంతర పోరాటం కొనసాగించే పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని సిపిఐ జిల్లా కార్యదర్శి, జాతీయ సభ్యులు పాలమాకుల జంగయ్య అన్నారు. బుధవారం రాజేంద్రనగర్ బుద్వేల్ లోని సిపిఐ కార్యాలయం దేవరాజ్ భవన్ లో జరిగిన ఈ సమావేశానికి పాలమాకుల జంగయ్య, రంగారెడ్డి జిల్లా మాజీ కార్యదర్శి, రాష్ట్ర నాయకులు పుస్తకాల నర్సింగ్ రావు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రాజేంద్రనగర్ మండల కార్యదర్శి కన్య గారి నరసింహారెడ్డి అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన మీడియా సమావేశంలో సిపిఐ నాయకులు మాట్లాడుతూ... దేశంలో నిరుద్యోగ సమస్య విపరీతంగా పెరిగిందన్నారు. ఏడాదికి



రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన కేంద్ర ప్రభుత్వ హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. నల్లధనాన్ని తెచ్చి పేదల అకౌంట్లో వేస్తామని చెప్పిన మాటలు నీటి మూటలేనా అని ఎద్దేవా చేశారు. రైతులను కార్మికులను పట్టించుకోని కేంద్ర ప్రభుత్వ వైఖరి ఆదాని, అంబానీలకు దోచి పెడుతున్నట్లుగా ఉందని ఆరోపించారు. అసెంబ్లీలో నాలుగు కోట్ల ప్రజల పక్షాన సిపిఐ ఎమ్మెల్యే సాంబశివరావు పోరాటం కొనసాగిస్తున్నారని గుర్తు చేశారు. ఎన్నికల బరిలో కార్పొరేట్ వ్యక్తులకు కాకుండా నిరుపేదలకే సిపిఐ ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. అందుకు ఉదాహరణే సిపిఐ నుండి కొత్తగూడెం మేయర్ గా ఆటో డ్రైవర్ అవ్వడం నిదర్శనమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాజేంద్రనగర్ లోని 111 సర్వే నంబర్ భూమిలో పేదల ఇండ్ల కొరకు గత 20 సంవత్సరాలుగా పోరాటం కొనసాగిస్తున్నామని తెలిపారు. ఆ స్థలంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను కట్టివ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రూలింగ్ పార్టీని వెనక్కి నెట్టి మున్సిపల్ ఎన్నికలలో మా పార్టీ సత్తా చాటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు రామస్వామి, ఎం. ఏ. రియాజ్, జి. ఆనంద్ గౌడ్, కన్య గారి లక్ష్మి, జే. విజయ ఆనంద్ గౌడ్, జి. సత్యం, ఎం.డి. సలీం, సయ్యద్ కాజా, సదానంద్ గౌడ్, మునేశ్వరి, వాణి, మౌనిక, రామచందర్, గంగారం, సాబీర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు
## పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



**మార్కుక్,వాస్తవం :**

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ జన్మదిన సందర్భంగా మంగళవారం నాడు మర్కుక్ మండల పరిధిలోని ఎర్రవల్లి లో గల కేసీఆర్ వ్యవసాయ క్షేత్రంలో చేబర్తి గ్రామ వార్డు సభ్యులు పోయిల లావణ్య ఆంజనేయులు కేసీఆర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ కేసీఆర్ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. రాష్ట రైతు బాంధవుడు కేసీఆర్ అని, రాష్ట్రంలో వారి అభివృద్ధి ,సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని అన్నారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలిచిందన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో

# టాపర్‌కు నగదు బహుమతి

వాస్తవం : కామారెడ్డి జిల్లా ప్రతినిధి




గాంధారి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కాలేజ్ డే కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భం గా కెమిస్ట్రీ లెక్చరర్ జెట్టి విజయకుమార్ తండ్రి కీ. శే. నారాయణ జెట్టి జ్ఞాపకా ర్థం గత సంవత్సరం ప్రభుత్వ జూనియ ర్ కళాశాలలో టాపర్గా నిలిచిన అశోక్ కు నగదు (రూ. 2500) బహుమతితో పాటు మెమొంటోను అందజేశారు. ప్రతి ఏటా తండ్రి జ్ఞాపకార్థం టాపర్గా నిలి చిన విద్యార్థులకు అభినందిస్తూ నగదు బహుమతి అందజేస్తున్నట్లు జెట్టి విజయ్ కుమార్ తెలిపారు. 954 మార్కులు సా ధించి టాపర్గా నిలిచిన అశోక్‌ను పలు వురు అభినందించారు.ఈ కార్యక్ర మం లో అధ్యాపకులు, కళాశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కమిషనర్‌కు వినతి పత్రం అందజేసిన మన్నె గోవర్ధన్ రెడ్డి



వాస్తవం : జూబ్లీహిల్స్

జిహెచ్ఎంసి సర్కిళ్ల విభజన అనంతరం కూడా జూబ్లీహిల్స్ సర్కిల్ – 36 కార్యాలయం ఖైరతాబాద్‌లోనే కొనసా గడంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై డివిజన్ల నాయకులతో కలిసి బుధవారం జి హెచ్.ఎం.సి.కమిషనర్ ఆర్.వి. కర్ణన్ కు వినతిపత్రం అందజేశారు. ఖైరతాబాద్ నియోజకవర్గ బీ.ఆర్. ఎస్.పార్టీ.ఇంచార్జి మన్నె గోవర్ధన్ రెడ్డి.కార్యక్రమంలో రామచందర్ ,నరసింహ, శంకర్, నిశాంత్,శశి రాజ్ , విజయ్ ,నవీన్ పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి చెందాలంటే పాలకవర్గందే కీలక పాత్ర

### ఎంపీడీవో జి.తిరుపతి

వాస్తవం:రామగుండం రూరల్






పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం బ్రాహ్మణపల్లి గ్రామపంచాయతీ పరిధి లోని మండల ప్రజా పరిషత్ కార్యాల యంలో పాలకవర్గానికి అంతర్గాం ఎంపీడీఓ జి. తిరుపతి శిక్షణ తరగతు లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో తిరుపతి మాట్లాడుతూ మం డలంలోని ప్రతి గ్రామం అభివృద్ధి చెం దాలంటే గ్రామ పాలకవర్గం ఎప్పటిక ప్పుడు గ్రామ సమస్యలను తెలుసుకుం టూ సమస్యలను పరిష్కరించాలని, గ్రా మ పాలక వర్గ సభ్యులకు పరిపాలనపై అవగాహన చేస్తూ, వివిధ రకాల చట్టా లపై అవగాహన కల్పిస్తూ. అందరూ కలిసికట్టుగా ఉండి గ్రామాన్ని అభివృద్ధి చేసుకున్న నాడే గ్రామం అభివృద్ధి చెం దుతుందని తెలిపారు. అలాగే గ్రామ పంచాయతీకి ప్రభుత్వము నుండి వచ్చే నిధులను దుర్వినియోగం చేయకుండా గ్రామ అభివృద్ధికి వినియోగించుకోవా లని, గ్రామంలో ఏదైనా సమస్య ఉన్నచో వార్డు సభ్యులు ఉప సర్పంచ్‌లు కీలక పాత్ర వహించాలి.ఉదాహరణకు గ్రామం లో ఉన్నటువంటి సమస్యలు తాగునీరు, డ్రైనేజీ సమస్య, వీధుల వెంబడి చెత్త, చెదారం లాంటి సమస్యను ప్రతిరోజు క్రమం తప్పకుండా మరమ్మత్తులు చేపిం చాలని అలా జరిగినప్పుడే గ్రామం సశ్యశ్యామలంగా, గ్రామంలోని ప్రజలు అనారోగ్యాల బారిన పడకుండా ఆరో గ్యంగా ఉండగలుగుతారని అలాంట ప్పుడే మన గ్రామ పంచాయతీ అభివృద్ధి చెందినట్టుగా మనం గ్రహించాలని మండలంలోని పాలకవర్గ సభ్యులకు మండల ప్రజా పరిషత్ అధికారి జి.తిరు పతి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీ డీవో తిరుపతి,ఎంపీఓ బైరి వేణుమా ధవ్, పర్యవేక్షకులు మామిడాల కర్ణాకర్, శిక్షణ నిర్వాహకులు ఎన్.రాజిరెడ్డి, కె. రమేష్,సాగర్ రావు,ప్రసాద్, మోహన్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శు లు, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## నిత్యవసర సరుకులు అందజేత



వాస్తవం : అడ్డగూడూరు :

మండల కేంద్రానికి చెందిన బోడ చంద్రయ్య (50) అడ్డ గూడూరు గ్రామపంచాయతీలో పారిశుద్ధ కార్మికుడిగా పని చేస్తూ, ఇటీవల విధి నిర్వహణలో భాగంగా ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించగా బుధవారం మృతుని కు టుంబ సభ్యులను మాజీ వార్డు సభ్యులు దాసరి బాలరాజు, బైరెడ్డి రవీందర్ రెడ్డి, సోమిరెడ్డి కరుణా పురుషోత్తంలు పరా మర్శించి, అనంతరం 5000 రూపాయల విలువగల నిత్య వసర సరుకులను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూజారి వనజ సైదులు గౌడ్, ఉప సర్పంచ్ వరిగడ్డి లోకేష్, గజ్జెల్లి రవి, మల్లేష్, మత్స్య గిరి, బాబు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో గృహిణి ఆత్మహత్య

వాస్తవం : వేములవాడ

వేములవాడ పట్టణానికి చెందిన వెంగళ దివ్య అలియాస్ రోహిణి, (32) అనే గృహిణి అనారోగ్యంతో బాధపడుతు బుధవారం తన ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్ప డింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...కథలాపూర్ మండలానికి చెందిన బొంగు రాజా గంగు కుమార్తె దివ్య కు, వేములవాడకు చెందిన దినేష్‌తో సుమారు పదేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఎనిమిది ఏళ్లు, ఐదేళ్ల వయసున్న ఇద్దరు పిల్లలు ఉన్నారు.గత కొంతకాలంగా దివ్య తీవ్ర అనా రోగ్య సమస్యలతో బాధపడుతోంది. ఈ క్రమంలో మనస్తా పానికి గురై బుధవారం తెల్లవారుజామున సుమారు 6 గం టల సమయంలో ఇంట్లో ఎవరు లేని తరుణంలో ఉరివే సుకుని ఆత్మహత్యకు పాల్పడింది.మృతురాలి తల్లి రాజా గం గు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వేములవాడ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.మృతదేహానికి పం చనామా అనంతరం పోస్టుమార్టం నిమిత్తం వేములవాడ ప్ర భుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పట్టణ సిఐ వీరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. అనారోగ్యం బాధలను తట్టుకోలే కనే తన కుమార్తె ఈ అఘాయిత్యానికి ఒడిగట్టిందని తల్లి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

## నూతన కాంగ్రెస్ కౌన్సిలర్‌లకు ఏఐటీయూసీ సన్మానం

వాస్తవం, గజ్వేల్ ఆర్ సి :



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో నూ తనంగా ఎన్నికైన కాంగ్రెస్ కౌన్సిలర్‌ల ను ఏఐటీయూసీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఆర్అండ్ఆర్ కాలనీ పల్లెపహాడ్ అమాలి కార్మిక సంఘం ఆధ్వర్యంలో 7వ వార్డు కౌన్సిలర్ మన్నె విష్ణువర్ధన్ రెడ్డి, 8వ వార్డు కౌన్సిలర్ గుగ్లోత్ రమేష్, 9వ వార్డు కౌన్సిలర్ శేరుపల్లి ఉపేందర్ రెడ్డి, 12వ వార్డు కౌన్సిలర్ యెల్దండి నరసింహారెడ్డి లకు పూలమాలలు వేసి, శాలువాలతో సత్క రించి అభినందనలు తెలిపారు. ఏఐటీ యూసీ నాయకులు మాట్లాడుతూ... ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. సన్మాన కార్యక్రమం అనంతరం కౌన్సిల ర్లు మాట్లాడుతూ... తమపై నమ్మకం ఉంచి గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు ఎల్లవేళలా అందు బాటులో ఉండి వార్డుల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇ స్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ కౌన్సిలర్ శివలింగ కృష్ణ, సంఘం నా యకులు చింతకింది స్వామి, కొండ కింది పోచయ్య, కొండిరాజ్యం, అమాలి సంఘం నాయకులు పాల్గొన్నారు.



# రాజ్యసభ ఎన్నికలకు షెడ్యూల్

- 37 రాజ్యసభ సీట్ల కోసం మార్చి 16న ఎన్నికలు
- తెలంగాణ నుంచి కేఆర్ సురేశ్ రెడ్డి, అభిషేక్ మను సింఘ్వీ స్థానాలు ఖాళీ
- ఫిబ్రవరి 26వ తేదీన నోటిఫికేషన్ రిలీజ్
- మార్చి 5 వరకు నామినేషన్లు దాఖలుకు ఛాన్స్
- మార్చి 9వ వరకు దరఖాస్తులు విత్‌డ్రాకు అవకాశం
- 16వ తేదీన ఉదయం 9 నుంచి సాయంత్రం 4 వరకు ఓటింగ్
- ఆ రోజే సాయంత్రం 6 గంటల తర్వాత ఓట్ల లెక్కింపు

**ఖాళీ కాబోతున్న రాజ్యసభ సీట్లకు ఎన్నికలు నిర్వహించనున్నారు. మొత్తం పది రాష్ట్రాల్లో సుమారు 37 రాజ్యసభ స్థానాలు ఖాళీ కాబోతున్నా యి. ఆ స్థానాలను భర్తీ చేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం మార్చి 16వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నది. తెలంగాణ నుంచి కేఆర్ సురేశ్ రెడ్డి, డాక్టర్ అభిషేక్ మను సింఘ్వీ స్థానాలు ఖాళీ కానున్నాయి.**

**న్యూఢిల్లీ:** ఖాళీ కాబోతున్న రాజ్యసభ సీట్లకు ఎన్నికలు నిర్వహించనున్నారు. మొత్తం పది రాష్ట్రాల్లో సుమారు 37 రాజ్యసభ స్థానాలు ఖాళీ కాబోతున్నా యి. ఆ స్థానాలను భర్తీ చేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం మార్చి 16వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నది. తెలంగాణ నుంచి కేఆర్ సురేశ్ రెడ్డి, డాక్టర్ అభిషేక్ మను సింఘ్వీ స్థానాలు ఖాళీ కానున్నాయి. ఏప్రిల్ 9వ తేదీన ఆ ఇద్దరి పదవీకాలం ముగియనున్నది. ఇక మహారాష్ట్ర నుంచి అత్యధికంగా ఏడు మంది రాజ్యసభ ఎంపీలు తమ పదవీకాలాన్ని ఏప్రిల్ 2వ తేదీన పూర్తి చేసుకోనున్నారు. దీంతో ఆ రాష్ట్రానికి చెందిన ఆ ఏడు స్థానాలకు కూడా ఎన్నికలు నిర్వహించనున్నారు.ఒడిశాలో నలుగురు , తమిళనాడులో ఆరుగురు, బెంగాల్‌లో అయిదుగురు, అస్సాంలో ముగ్గురు , బీహార్‌లో అయిదుగురు, చత్తీస్‌ఘడ్, హర్యానాల్లో ఇద్దరేసి, హిమాచల్ ప్రదేశ్‌లో ఒకరి సీటు కోసం ఎన్నికలు నిర్వహించనున్నారు. 37 మంది రాజ్యసభ సభ్యులు ఏప్రిల్‌లో రిటైర్ కానున్నారని, వారి స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం ఇవాళ తన మీడియా ప్రకటన లో పేర్కొన్నది. ఎన్నికల షెడ్యూల్‌కు చెందిన నోటిఫికేషన్ ఫిబ్రవరి 26వ తేదీన రిలీజ్ చేయను న్నారు. మార్చి 5



వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. మార్చి 9వ వరకు దరఖాస్తులు విత్‌డ్రా చేసుకోవచ్చు. 16వ తేదీన ఉదయం 9 నుంచి సాయంత్రం 4 వరకు ఓటింగ్ జరుగుతుంది. ఆ రోజే సాయంత్రం 6 గంటల తర్వాత ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఉంటుంది.

# బుగ్గలో చెత్త తొలగింపు



**వాస్తవం,బెల్లంపల్లి, ఫిబ్రవరి 18:**

బెల్లంపల్లి మండలంలోని కన్నాల గ్రామపంచాయతీ పరిధిలో గల శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం వద్ద మూడు రోజులపాటు జరిగిన శివరాత్రి జాతర ఉత్సవాలు ముగిసిన అనంతరం పారిశుద్ధ్య కార్మికులు చెత్త తొలగింపు కార్యక్రమంలో నిమగ్నమయ్యారు. ఈనెల 16న బుగ్గ అటవీ ప్రాంతంలో మహా శివరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. మహారాష్ట్ర, చత్తీస్ ఘడ్ రాష్ట్రాలతో పాటు ఉమ్మడి కరీంనగర్, వరంగల్, ఆదిలాబాద్, రంగారెడ్డి జిల్లాల నుండి దాదాపు రెండు లక్షలకు పైగా భక్తులు పాల్గొన్నారు. మూడు రోజులపాటు బుగ్గ ప్రాంతం భక్తులతో రద్దీగా మారడంతో అటవీ ప్రాంతంలో ప్లాస్టిక్ వ్యర్థాలు పెద్ద ఎత్తున పేరుకుపోయాయి. బుగ్గ గూడెం, గొండుగూడెం, అంకుశం అటవీ మార్గాల్లో బోనాలు సమర్పించి వనభోజనాల అనంతరం భక్తులు ప్లాస్టిక్ వ్యర్థాలు వదిలేసి వెళ్లారు. పెద్ద ఎత్తున భక్తులు రావడం తో ఈసారి (ప్లాస్టిక్ వ్యర్థాలు) చెత్తను తొలగించేందుకు ఉత్సవ కమిటీ సభ్యులు చర్యలు చేపట్టారు. అటవీ ప్రాంతంలో పేరుకుపోయిన చెత్త నిలువలను తొలగించేందుకు మరో వారం రోజులు పడుతుందని బుగ్గ జాతర ఉత్సవ కమిటీ చైర్మన్ దూడం మహేష్ తెలిపారు. బుగ్గ గూడెం, కన్నాల, తాం డూర్ గ్రామపంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో పారిశుద్ధ్య సిబ్బంది చెత్తను డంపింగ్ యార్డ్‌లకు తరలించే పనులను చేప డుతున్నారు.

# పాత్రికేయంలో బూతుకు స్థానం ఉందా?

## వార్తలుగా ప్రచురించవచ్చా?



కే.ఆర్ 'శైలి' పాత్రికేయ పాఠశాల
పాఠం 19.02.2026

ప్రజలకు,ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ఆయా సమాచారాలను చేరవేయడమే మీడియా ప్రధాన బాధ్యత. మరి ఎలాంటి సమాచారాన్ని చేరవేయాలన్నదే ముఖ్యం.ఒకప్పుడు మనిషిని కుక్క కరిస్తే వార్త కాదు..కుక్కే మనిషిని కరిస్తే వార్త అనే నానుడి ఉండేది. అంటే దీనర్థం ప్రత్యేకత అని అర్థం. అత్యంత సాధారణ విషయాల కన్నా ప్రత్యేకత ఉన్న విషయాలకే ప్రాధాన్యత ఇచ్చేవారన్నమాట. కానీ నేడు ప్రపంచం మారింది.మొత్తం డిజిటల్ యుగం నడుస్తోంది. ఈ పరిస్థితుల్లో నిత్యం సమాజంలో నెలకొన్న ప్రతీ అంశం వార్తలుగా దర్శనమిస్తున్నాయి. చివరికి ఒక వ్యక్తి రోజువారి దైనందిక జీవితంలో జరిగే ప్రతీ విషయాన్ని సమాజంతో పంచుకుంటున్నారు. ఈ పరిస్థితి ఒకింత ఆశ్చర్యం కల్గించేదే అయినా అంతిమంగా ఏది వార్త? అనే విషయాన్ని గమనించి గుర్తించడంలోనే ఒక విలేకరి ప్రతిభకు నిదర్శనంగా ఉంటుంది.రోజూ సమాజంలో మన చుట్టుపక్కల ఎన్నో పరిణామాలు చోటుచేసుకుంటూనే ఉంటాయి.అలా జరిగే పరిణాల్లో ఏది ప్రజాప్రయోజనం? ఏది స్వప్రయోజనం? అనే అంశం మీద వార్తని గుర్తించవచ్చు. ఒక వ్యక్తో నేతనో దైవదర్శనం చేసుకుంటే అది స్వప్రయోజనమే..అది ఎంతమాత్రం ప్రజాప్రయోజనం కాదు. కానీ ఇటీవల చాలామంది పాత్రికేయులు ఓ నేతనో లేక ఓ ప్రముఖుడో దైవదర్శనం చేసుకుంటే దాన్ని వార్తగా పరిగణిస్తున్నారు. ఇక ఒక వ్యక్తో లేక నేతనో లేక ప్రముఖుడో ఎవరైనా సరే 'చలికి అల్లాడుతున్న అభాగ్యులకు దుప్పట్లో లేక రగ్గులను పంపిణీ చేస్తే అది ఖచ్చితంగా ప్రజా ప్రయోజనమే' ఈ విషయాన్ని వార్తగా పరిగణించాల్సిందే.అదేవిధంగా ఒక వ్యాపారస్తుడు తన వ్యాపారాభివృద్ధికి ఏదైనా షాప్‌ని ప్రారంభించారనుకుందాం..ఆ విషయాన్ని వార్తగా పరిగణించాలా? లేదా? అనే సందేహం ఉంటుంది. అయితే ఈ పరిస్థితుల్లో రెండు రకాలుంటాయి. ఒకటి ప్రారంభించే షాప్ విషయంలో కేవలం లాభాపేక్ష ఉంటే అది ప్రజాప్రయోజనం ఎంత మాత్రం కాదు. ఇక రెండోది.. ఉదాహరణకు ప్రజలకు ఉపయోగపడే మీ సేవ..లేదా విద్యుత్ బిల్లులు చెల్లింపులు లేక సబ్సిడీపై విత్తనాలు అందించే షాప్‌ని ప్రారంభిస్తే ఇందులో వ్యాపార ప్రయోజనాలున్నా..ప్రజలకు తమ దగ్గరలో సేవలు అందించే కార్యక్రమం కావున అది ముమ్మాటికి ప్రజాప్రయోజనం కిందనే పరిగణించి వార్తగా పరిగణించాలి.

**ఒక విషయాన్ని వార్తగా పరిగణించే విషయంలో అనేక అంశాలు దోహదపడుతుంటాయి.. ఉదాహరణకు..**

ప్రజాప్రయోజనం..ప్రజలకు ఖచ్చితంగా చేరాల్సిన సమాచారం..సంఘటనలు..వైవిధ్యం..రాజకీయ, సామాజిక,ఆర్థిక,సాంఘీక పరిణామాలు..ప్రభుత్వ కార్యక్రమాలు ..ఇలా అనేక అంశాలలోని ముఖ్య ఘట్టాలను వార్తలుగా గుర్తించాలి. వార్తని పరిగణలోకి తీసుకునే సందర్భంలో కొన్ని విషయాలను గమనంలోకి తీసుకోవాలి..తాజాదనం ముఖ్యమైనది..వార్తలు తాజా తాజాగా ఉండాలి..అప్పుడే దొరికిన తాజా చేపల మాదిరిగా ఉండాలి. కాలాతీతం అయితే చేపలు కుల్లిపోయి తినడానికి పనికిరానట్లే కాలాతీతం అయిన వార్తల పరిస్థితి కూడా అంతే వాటిని చదివే విషయంలో పాఠకులు పట్టించుకోరు. అదేవిధగా వార్తల్లో విశ్వసనీయత ముఖ్యం. ఒక రోడ్డు ప్రమాదంలో 20 మంది మృతిచెందితే సేకరించే సమాచారంలో ఎలాంటి తేడా ఉండరాదు.విశ్వసనీయత లేని వార్తలను అందించే మీడియాలు కాలక్రమంలో ప్రజల విశ్వసనీయతను కోల్పోతాయి.అదేవిధంగా వార్తలను సమాజానికి అందించే క్రమంలో మనం వాడే భాష సమాజం మీద తప్పక ఉంటుంది. అందుకే ఒక్కటంటే ఒక్క అసభ్యపదజాలం కానీ లేక బూతర్థం లేక తప్పుడు సమాచారం కానీ ఇవ్వరాదు.ఉదాహరణకు ఒక ప్రతిపక్ష నేత ఓ సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి లేదా మరెవరినో తీవ్రంగా అసభ్య పదజాలంతో దూషించారనుకుంటే ఆయన మాట్లాడిన అసభ్య పదజాలం లేదా వ్యాఖ్యలను పాత్రికేయులు వార్త అంటూ యథాతథంగా అందించాలా ? లేక విశాల సమాజ ప్రయోజన దృష్ట్యా ఆ నేత మాటలను పక్కకు పడేయాలా? అనే సందేహం పలువురిలో ఉన్నది. అయితే విశాల సమాజ ప్రయోజనాల దృష్ట్యా సదరు నేత మాట్లాడిన అసభ్యపదజాలాన్ని ఎడిటింగ్ చేసి ఇలా ప్రచురించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ' ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో ప్రతిపక్షనేత మాట్లాడుతూ..రాష్ట్ర ముఖ్యమంత్రిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.ఒక దశలో ప్రభుత్వ పాలనపై పరుషపదజాలాన్ని కూడా వాడారు.రాయలేని భాషలో తిట్లదండకాన్ని అందుకున్నారు' అని కూడా రాయవచ్చు. అంతే తప్ప సంచలనం కోసమో లేక రేటింగ్స్, వీక్షకుల కోసమే సదరు ప్రతిపక్ష నేత వాడిని అసభ్య పదజాలాన్ని యథాతథంగా బ్రేకింగ్..బ్రేకింగ్ అంటూ ఇవ్వడం నిజంగా సమాజానికి చెడు చేసేదే.ఈ విషయాన్ని పాత్రికేయ వృత్తిలో కొనసాగేవారంతా ఖచ్చితంగా గుర్తించాల్సిన అవసరం ఉన్నది.ఇక పరిశోధనాత్మక పాత్రికేయం పేరిట వ్యక్తులను, వ్యవస్థలను టార్గెట్ చేయకుండా సమాజహితం కోరే పరిశోధనాత్మక పాత్రికేయాన్ని చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.ఉదాహరణకు ఒక వ్యక్తి నిర్మించే అనుమతులు లేని కట్టడం మీద పదేపదే వార్తలను రాయడం కన్నా ప్రజలకు తాగునీరు లేదా సాగు నీరు అందించే చెరువులు లేదా కుంటలు ఆక్రమించుకుని ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మితిమవుతున్న అక్రమ కట్టడాలు లేదా కాలుష్యాల మీద వార్తలను ప్రచురిస్తే అందులో విశాల సమాజ ప్రయోజనం ఉంది కావున అలాంటి వార్తలను పరిగణలోకి తీసుకుని తప్పిదాలపై ప్రభుత్వం చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. అలాగే వేలాది మంది ప్రజలకు మేలు చేసిన వార్తగా పాఠకులు గుర్తించడంతో ఆ వార్తను ప్రచురించిన మీడియా సంస్థ గౌరవం మరింత ఇనుమడిస్తుంది. అదే విధంగా విలేకరులు సేకరించే వార్తలు లేదా కథనాలు ప్రభుత్వాలకు మేలుకొల్పుగా ఉండాలి. ఉదాహరణకు..జూన్ రెండోవారంలో పాఠశాలలు పున:ప్రారంభం అవుతాయి. దాదాపు 45 రోజులు పాఠశాలలకు సెలవు దినాలు ఉండటంతో చాలా ప్రభుత్వ పాఠశాలల్లో సరియైన నిర్వహణ లేకనో మరేదో కారణంతోనే తరగతుల గదుల ప్రాంగణంలో పిచ్చిమొక్కలు మొలిచి విష సర్పాలు,పురుగులు తరగతి గదుల్లో విద్యార్థులు కూర్చునే బెంచీల కిందనో మూత్రశాలల్లోనే చేరి ఉంటాయి. ఈ విషయంలో ఒకటికి రెండుసార్లు పాఠశాల సిబ్బంది గమనించి పరిసరాలను శుభ్రం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. అయితే కొంతమంది సిబ్బంది నిర్లక్ష్యంతో పాఠశాల ఆవరణాలను తగిన రీతిలో శుభ్రం చేయక పోవడంతో ప్రతి యేడు చిన్నారులు ఎక్కడో ఓ చోట విషసర్పాలు,పురుగుల బారిన పడి మృత్యువాతపడుతున్నారు. అదేవిధంగా వేసవి సెలవుల్లో విద్యార్థులు ఈత సరదాతో మృత్యువాత పడుతున్నారు.సంక్రాంతి సెలవుల్లో పతంగుల సరదాతో ఎందరో చిన్నారులు ప్రమాదాలకు బలవుతున్నారు. ఇలాంటి విషయాలు ఎన్నో ఉన్నాయి. ఈ విషయాలన్నింటిపై విలేకర్లు మేల్కొలుపు వార్తలను, కథనాలను ప్రచురితం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. జరగబోయే ప్రమాదాలపై ప్రతి విలేకరి విస్తృతంగా ఆయా అంశాల మీద ప్రజల్లో,ప్రభుత్వంలో అవగాహన కల్పించే విధంగా వార్తలను ప్రచురిస్తే ప్రమాదాలను అరికట్టగలిగే అవకాశం ఉంటుంది.అదేవిధంగా సీజనల్‌గా వార్తలను గమనించాల్సిన అవసరం ఉన్నది. ఎప్పటికప్పుడు వాతావారణ సమాచారాన్ని అందిస్తే ఎంతో శ్రమకోర్చి సాగు చేస్తున్న వ్యవసాయదారులు తమ వ్యవసాయ సాగు పద్ధతుల్లో కావాల్సిన మార్పులు చేర్పులు చేసుకునే అవకాశం ఉన్నది. అదేవిధంగా ఖరీఫ్, రబీ సీజన్‌లలో రైతులకు ఉపయోగపడే సమాచారాన్ని అంటే సబ్సిడీ విత్తనాలు..నకిలీ విత్తనాలు.. క్రిమిసంహారక మందులు..ఎరువులు..వాతావరణ సమాచారం..ధాన్యం కొనుగోళ్లు ఇలా అనేక అంశాల మీద వారికి తగిన విధంగా అవగాహన కల్పించే విధంగా వార్తలను సేకరించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. అలాగే వర్షాకాలం ప్రారంభం సమయంలో దోమల బెడదతో అనేక వ్యాధులతో ప్రజలు అగచాట్లు పడుతుంటారు.వివిధ రకాల ప్రాణాంతక వ్యాధులతో మృత్యువాతపడుతుంటారు.ఈ పరిస్థితులపై ప్రజలు,ప్రభుత్వాలకు దిక్సూచిగా ఉండే వార్తలను పరిగణలోకి తీసుకోవాలి.అదేవిధంగా పట్టణాల్లో మ్యాన్‌హోల్స్ ప్రమదాలు ఎన్నో జరుగుతున్నాయి. ఇలాంటి ఘటనలపై హెచ్చరికలతో కూడిన వార్తలను విలేకర్లు తమ ప్రాధాన్యతగా గమనంలోకి తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ఇలా అనేక అంశాలు వార్తల సేకరణ మీద ప్రభావం చూపెడతాయి. విశాలమైన సమాజంలో ఏది వార్త ? ఏది వార్త కాదు? అనే సూక్ష్మాన్ని అర్థం చేసుకోవాలంటే అంతిమంగా ప్రజాప్రయోజనానికే మొదటి ప్రాధాన్యత ఇవ్వడమే జర్నలిం అనే పదానికి అర్థంగా చెప్పవచ్చు.

మానసాని కృష్ణారెడ్డి
9618616110
8074124190

**పరిశోధనాత్మక పాత్రికేయం పేరిట వ్యక్తులను, వ్యవస్థలను టార్గెట్ చేయకుండా సమాజహితం కోరే పరిశోధనాత్మక పాత్రికేయాన్ని చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.**

కె.ఆర్ శైలి
రిపోర్టర్/సబ్ ఎడిటర్
వార్త రచన
సబ్ ఎడిటింగ్
తెలుగు కంపోజింగ్
డిటిపి..ఫొటోషాప్
పేజీ మేకింగ్
వెబ్ నిర్వహణ
వీడియో ఎడిటింగ్
ఆంగ్ల అనువాదం
తెలుగు రచన
9618616110
పాత్రికేయ శిక్షణ సంస్థ

# మహిళ చెస్ట్‌పై తాకడం, దుస్తులు లాగడం అత్యాచారమే : సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ:** మహిళ ఒంటిపైనున్న దుస్తులను లాగటం, ఆమె చెస్ట్‌పై తాకడం అత్యాచారమే అవుతుందని సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. మహిళ దుస్తులు లాగడం, చెస్ట్‌పై తాకడం అత్యాచారం కిందకు రాదంటూ గతంలో అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పు తీవ్ర దుమారం రేపింది. దాంతో ఈ కేసును సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకుని విచారణ జరిపింది. నిందితులకు అనుకూలంగా హైకోర్టు ఇచ్చిన తీర్పును కొట్టేసింది. కాగా, 2021 నవంబర్‌లో ఉత్తరప్రదేశ్‌లోని కస్‌గంజ్ ప్రాంతానికి చెందిన ఓ మహిళ, తన 11 ఏళ్ల (ఘటన జరిగే నాటికి) కుమార్తెతో కలిసి బంధువుల ఇంటి నుంచి తిరిగి వస్తుండగా.. అదే గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు వారిని సమీపించి బాలికను ఇంటి దగ్గర దింపుతామని ద్విచక్ర వాహనంపై తీసుకెళ్లారు. మార్గమధ్యలో ఆమెను ఓ కల్వర్టు కిందకు తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. ఆమెను అసభ్యంగా తాకారు. దుస్తులు లాగారు.దాంతో బాలిక అరుపులు విని చుట్టుపక్కల వాళ్లు అక్కడికి రావడంతో నిందితులు పరారయ్యారు. బాలిక ద్వారా విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసుపై విచారణ జరిపిన అలహాబాద్ హైకోర్టు.. మహిళ చెస్ట్‌పై తాకినంత మాత్రాన, దుస్తులు పట్టుకొని లాగినంత మాత్రాన దాన్ని అత్యాచార నేరంగా పరిగణించలేమంటూ కేసును కొట్టివేసింది. ఈ తీర్పుపై తీవ్ర విమర్శలు వచ్చాయి.ఇలాంటి తీర్పులతో సమాజంలోకి తప్పుడు సందేశం వెళ్లే అవకాశం ఉందని, సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాలని పలువురు డిమాండ్ చేశారు. దాంతో కేసును సుప్రీంకోర్టు సుమోటోగా విచారణకు తీసుకుంది. హైకోర్టు న్యాయమూర్తి వ్యాఖ్యలు ఏమాత్రం సున్నితమైనవి కావని, అమానవీయంగా ఉన్నాయని విచారం వ్యక్తంచేసింది. దీనిపై కేంద్ర సర్కారు, ఉత్తరప్రదేశ్ సర్కారు స్పందనలు తెలుసుకుని తాజా తీర్పు వెలువరించింది.



# దూబే ధమాకా



**అర్ధసెంచరీతో విజృంభణ**

**రాణించిన వరుణ్ చక్రవర్తి**

**నెదర్లాండ్స్‌పై భారత్ విజయం**

**అహ్మదాబాద్:** ప్రతిష్టాత్మక టీ20 ప్రపంచకప్‌లో డిఫెండింగ్ చాంపియన్ భారత్ వరుస విజయాల జోరు దిగ్విజయంగా కొనసాగుతున్నది. ఇప్పటికే సూపర్-8 బెర్తు దక్కించుకున్న సూర్యకుమార్ యాదవ్ సేన తమ ఆఖరి లీగ్ పోరులో అదరగొట్టింది. బుధవారం మొతెరా స్టేడియంలో జరిగిన గ్రూపు-ఏ మ్యాచ్‌లో టీమ్‌ఇండియా 17 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తద్వారా టీ20 ప్రపంచకప్‌లో తమ వరుస విజయాల రికార్డును 12కు పెంచుకుంది.తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న టీమ్‌ఇండియా..శివమ్ దూబే(31 బంతుల్లో 66, 4ఫోర్లు, 6సిక్స్‌లు) ధనాధన్ అర్ధసెంచరీతో నిర్ణీత 20 ఓవర్లలో 193/6 స్కోరు చేసింది. టాపార్డర్ బ్యాటర్లు అభిషేక్‌శర్మ(0) మరోమారు విఫలమైన వేళ మిడిల్‌లో దూబేతో పాటు హార్దిక్‌పాండ్యా(21 బంతుల్లో 30, 3 సిక్స్‌లు) రాణించడంతో భారత్ పోరాడే స్కోరు అందుకుంది. వాన్ బీక్(3/56), ఆర్యన్ దత్(2/19) రాణించారు. లక్ష్యఛేదనలో నెదర్లాండ్స్ అద్భుత పోరాటపటిమ కనబరిచింది. టీమ్‌ఇండియా బౌలింగ్ దాడిని సమర్థంగా నిలువరిస్తూ 194 పరుగుల ఛేదనలో 7 వికెట్లు కోల్పోయి 176 పరుగులు చేసింది. బాస్ డీ లీడె(33), లియాన్ కాచెట్(26) తుదికంటా పోరాడారు. వరుణ్ చక్రవర్తి(3/14) మూడు వికెట్లు తీయగా, బ్యాట్‌తో అదరగొట్టిన దూబే(2/35) బంతితోనూ ఆకట్టుకున్నాడు. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో జట్టు విజయంలో కీలకంగా వ్యవహరించిన దూబేకు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది. ఈనెల 21 నుంచి సూపర్-8 పోరు మొదలుకానుంది. తమ తొలి పోరులో 22న దక్షిణాఫ్రికాతో భారత్ తలపడనుంది.టీమ్‌ఇండియా మరోమారు స్పిన్ బౌలింగ్‌లో ఘోరంగా తడబడింది. టాస్ గెలిచిన కెప్టెన్ సూర్యకుమార్ మరో ఆలోచన లేకుండా బ్యాటింగ్ వైపు మొగ్గు చూపాడు. మెగాటోర్నీ ముందు వరకు ప్రత్యర్థులకు దడపుట్టేలా బ్యాటింగ్ చేసిన అభిషేక్‌శర్మ ముచ్చటగా మూడోసారి సున్నా చుట్టాడు. భారత సంతతి స్పిన్నర్ ఆర్యన్ దత్ వేసిన ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లోనే భారీ షాట్ ఆడబోయిన అభిషేక్ పరుగుల ఖాతా తెరువకుండానే నిరాశగా వెనుదిరిగాడు.దీంతో స్కోరుబోర్డుపై పరుగులు చేరకముందే టీమ్‌ఇండియా..అభిషేక్ వికెట్ కోల్పోయింది. ఈ తరుణంలో ఇన్‌ఫామ్ బ్యాటర్ ఇషాన్ కిషన్(18), హైదరాబాదీ తిలక్‌వర్మ(31) దూకుడుగా ఆడే ప్రయత్నం చేశారు. వాన్ బీక్ బౌలింగ్‌లో స్ట్రయిట్ సిక్స్‌తో తిలక్ తన ఉద్దేశమేంటో చెప్పకనే చెప్పాడు. మరో ఎండ్‌లో ఇషాన్ కూడా చెలరేగడంతో పరుగుల రాక మొదలైంది. ఇన్నింగ్స్ గాడిలో పడిందనుకున్న తరుణంలో బంతిపై నియంత్రణ కోల్పోయిన ఇషాన్ బ్యాట్‌తో వికెట్లను గిరాటేశాడు.దీంతో పవర్‌ప్లే ముగిసే సరికి టీమ్‌ఇండియా 2 వికెట్లు కోల్పోయి 51 పరుగులు చేసింది. తిలక్‌కు కెప్టెన్ సూర్యకుమార్ జత కలిశాడు. వీరిద్దరు ఆచితూచి ఆడుతూ సింగిల్స్‌తో స్ట్రయిక్ రొటేట్ చేశారు. బౌలింగ్ మార్పుగా వచ్చిన వాన్‌బీక్ బౌలింగ్‌లో భారీ షాట్ ఆడబోయిన తిలక్..బౌండరీ వద్ద వాండర్ మెర్వ్ సూపర్ క్యాచ్‌తో మూడో వెనుదిరుగడంతో 30 పరుగుల భాగస్వామ్యానికి బ్రేక్ పడింది. ఆ తర్వాత వచ్చిన దూబే క్రీజులో కుదురుకునేందుకు సమయం తీసుకుని ఆ తర్వాత తనదైన శైలిలో బ్యాటు ఝులిపించాడు. మందకోడిగా సాగుతున్న ఇన్నింగ్స్‌ను భారీ సిక్స్‌లతో హుషారు తెప్పించాడు. తన ట్రేడ్‌మార్క్ షాట్లతో విరుచుకుపడుతూ 25 బంతుల్లో అర్ధ సెంచరీ మార్క్ అందుకున్నాడు. సూర్య ఔటైనా..హార్దిక్‌తో కలిసి కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ఒక దశలో కనీసం 160 స్కోరు అయినా దాటుతుందా అన్న అంచనాలను తలకిందులు చేస్తూ టీమ్‌ఇండియాకు భారీ స్కోరు అందించడంతో కీలకమయ్యాడు. వాన్ బీక్ బౌలింగ్‌లో క్యాచ్ ఔట్‌తో ఐదో వికెట్‌కు 76 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. లక్ష్యఛేదనలో డచ్ టీమ్ అద్భుత పోరాట పటిమ ప్రదర్శించింది. మెగాటోర్నీలో ఆఖరి మ్యాచ్ ఆడిన నెదర్లాండ్స్..ఒక రకంగా భారత్‌కు దీటైన పోటీనిచ్చింది. టీమ్‌ఇండియా బౌలింగ్‌కు పరీక్ష పెడుతూ కండ్లు చెదిరే రీతిలో షాట్లు ఆడింది. ఓపెనర్లు లెవిట్(24), మ్యాక్స్ వోడౌడ్(20) ఒకింత మెరుగైన శుభారంభాన్ని అందించారు.అయితే మిస్టరీ స్పిన్నర్ వరుణ్ ఎంట్రీతో ఇన్నింగ్స్ స్వరూపం మారిపోయింది. వరుణ్ బౌలింగ్‌ను అంచనా వేయలేకపోయిన డచ్ బ్యాటర్లు వికెట్లు సమర్పించుకున్నారు. అకెర్‌మన్(23), ఆర్యన్‌దత్(0)ను వరుస బంతుల్లో ఔట్ చేసిన వరుణ్..టీమ్‌ఇండియాను పోటీలోకి తీసుకొచ్చాడు. టోర్నీలో సూపర్-8 మ్యాచ్‌లను దృష్టిలో పెట్టుకుని కెప్టెన్ సూర్య పలు ప్రయోగాలు చేశాడు. దూబేను బౌలింగ్ దించగా డచ్ బ్యాటర్లు అంతే దీటుగా సమాధానమిచ్చారు. దూబేకు తోడు హార్దిక్, సుందర్ పెద్దగా ప్రభావం చూపించలేకపోయారు. ఆఖర్లో విజయానికి దగ్గరికి వచ్చిన డచ్ టీమ్ లక్ష్యాన్ని అందుకోలేకపోయింది.

## ఎమ్మెల్యే నాగరాజు పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

**-సోషల్ మీడియా మాజీ కో-ఆర్డినేటర్ అడుప మహేష్**



**వరంగల్: వాస్తవం: :** వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ వారి కుటుంబంపై అనుచిత వాక్యాలు చేస్తే ఒరుకోమని 14వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ గ్రామానికి చెందిన సోషల్ మీడియా రాష్ట్ర మాజీ కో ఆర్డినేటర్ అడుప మహేష్ బుధ వారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బిజెపిలో ఉండి ఇటీవల బిఆర్ఎస్‌కు చేరు కున్న ఆరూరి రమేష్ మున్సిపల్ ఎన్నికల్లో వర్ధన్నపేటలో కాంగ్రెస్ మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్నిక కావడంతో బిఆర్ఎస్‌కు ఓర్వలేనితనం అని అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో అభివృద్ధి పదంలో దూసుకెళ్తున్న ఎమ్మెల్యే నాగరాజు పై అసత్య ఆరోపణ చేస్తే ఉరుకోమని గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వంలో గెస్ట్ హౌస్ లు అక్రమ సంపాదనలు భూ దందాలు ఎవరు చేశారో ప్రజలందరికీ తెలుసని అన్నారు. ఎమ్మెల్యే నాగరాజు కుటుంబంపై ఇంకోసారి మాటలు జారితే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సహించేది లేదని అడుప మహేష్ అన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**వాస్తవం, మందమర్రి ఫిబ్రవరి 18:**
తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. మండలంలోని వెంకటాపూర్ గ్రామపంచాయతీలో వార్డ్ సభ్యులు వేల్పుల మహేశ్వరి – సాగర్ ల ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి కెసిఆర్ జన్మదిన పురస్కరించుకుని కేకులు కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సెగ్గం వెంకటేష్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం రాజీలేని పోరాటాలు నిర్వహించి తెలంగాణ సాధించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని అన్నారు తొలి తెలంగాణ ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు కాసిపేట అశోక్, మాసు సంతోష్ , బిఆర్ఎస్ నాయకులు వేల్పుల చిరంజీవి, జూనేని నారాయణరావు, సిద్ధం వెంకటస్వామి, మెరుగు రమేష్, వేముల సతీష్, పెద్ది మల్లేష్, వేల్పుల రవి, వేల్పుల సాగర్, మెరుగు సాయి, పొన్నాల శ్రీకాంత్, పొన్నాల ముకుందం పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్**



**వాస్తవం:ఉమ్మడి ఆదిలాబాద్ :**
ముధోల్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముధోల్ తానూర్ మండలాలలోని పలు గ్రామాలకు చెందిన 97 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక భారం తగ్గించేందుకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి లబ్ధిదారికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.